రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

## మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెఎల్ఆర్

**మహేశ్వరం, మే 3 ప్రభాతవార్త :**
సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పలువురికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అనారోగ్యంలో ఆస్పత్రి పాలై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా కొంత పేద కుటుంబాలకు ఉపయోగంగా ఉంటుందని చెప్పారు ముందు నుంచే ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ శ్రద్ద వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను అభినందించిన కలెక్టర్



**రంగారెడ్డిఅర్బన్,మే03,ప్రభాతవార్త:-**రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ గ్రామపంచాయితీకి2023-24 సంవత్సర మునకు సంబంధించి జాతీయ పంచాయతీ అవార్డు స్పెషల్ కేటగిరీ క్రింద ఆత్మ నిర్భర్ పంచాయతీ అవార్డు మాల్ గ్రామ పంచాయతీ, యాచారం మండలం నకు మొదటి స్థానం వచ్చిన సందర్భంగా శ్రీయుత గౌరవ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారిని మర్యాదపూర్వకంగా జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి, యాచారం మండలం, మండల పంచాయతీ అధికారి, యాచారం మండలం, పంచాయతీ కార్యదర్శి, మాల్ గ్రామపంచాయతీ కలవడం జరిగినది. అవార్డు క్రింద మాల్ గ్రామపంచాయతీకి కోటి రూపాయలను కేంద్ర ప్రభుత్వము ఇవ్వనున్నది.

# ఇర్విన్ టాపర్స్ ను అభినందించిన

## జిల్లా కలెక్ట నారాయణ రెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**మాడ్గుల,మే3,ప్రభాతవార్త:-**ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఇర్విన్ విద్యార్థులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ సి నారాయణ రెడ్డి కొంగరకలాన్ కలెక్టర్ కార్యాలయం లో అభినందించారు.మాడుగుల మండలంలో మొదటి పది ర్యాంకులు మరియు రంగారెడ్డి జిల్లాలో టాప్ 15 ర్యాంకులలో నాలుగు ర్యాంకులు సాధించిన ఇర్విన్ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.వీరందరికీ బాసర ట్రిపుల్ ఐటి మరియు రాష్ట్రంలోని అత్యుత్తమ కళాశాలలో ఉన్నత చదువులు చదువుకోవడానికి సీట్లు వస్తాయని ఆఅవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. మాడుగుల మండల ఎంఈఓ సర్దార్ నాయక్, ఇర్విన్ పాఠశాల. ప్రధానోపాధ్యాయులు శ్రీ లండం పర్వతాలు నేతృత్వంలో కలెక్టర్‌ను కలిసిన ఇర్విన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఉపాధ్యాయ విద్యార్థి బృందంలో జిల్లా టాపర్స్, మాడుగుల మండల టాపర్స్ వరుసగా రాజమోని అశ్విని 565, మారం సౌమ్యశ్రీ560, పాలకూర స్పందన559,సామల రమ్యశ్రీ559 మరల శ్వేత 554, మహమ్మద్ జునైద్554, ఆకుతోట 553,ఆకుతోట550 కేశ మోని వైష్ణవి545, కేశముని పావని 541,ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, నందన, అర్చన, శ్రీలక్ష్మి, బాలు నాయక్, మహేష్, విగ్నేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి,పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకోవాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే3, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి కొ నుగోలు కేంద్రంలో వరి ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం వరి ధాన్యం కొ నుగోలు పై పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 129 కొ నుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులు కష్టపడి పండించిన పంట వర్షాల ధాన్యం తడిసిపోకుండా కావలసిన తాడిపత్రీలు, సంచుల ు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తూనిక, తేమ యంత్రాల ు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లకు చేరవేయాలని ఆయన తెలిపారు. ధాన్యాన్ని సేకరించేందుకు హమాలీల ు పెంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా చేసేందుకు వాహనాల ు సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, మార్కెటింగ్ ఏడి సారంగపాణి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి నాగార్జున, డీసీఎంఎస్ అధికారి శ్యామ్ సుందర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# నాట్కో పార్మకు బెస్ట్ మేనేజ్ మెంట్ అవార్డు



బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు అందుకుంటున్న లక్షీనారాయణ

**నందిగామ మే 3 ప్రభాతవార్త :** కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉత్తమ యాజమాన్య అవార్డు పురస్కారం నాట్కో పార్మయాజమాన్యం అందుకుంది. హైదరాబాదు రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేకసమావేశంలో కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీదానకిషోర్ చేతుల మీదుగాపరిశ్రమ వైస్‌ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణకు అవార్డు అందజేశారు. నాట్కో పరిశ్రమకు అవార్డు రావడం పట్లపరిశ్రమ యాజమాన్యం, కార్మికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వేడుకల్లో సీనియర్ జనరల్ మేనేజర్ ఎన్ సత్యనారాయణ, జనరల్ మేనేజర్ రమేష్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కే ప్రసాద్‌లు ఉన్నారు.

# సంకేపల్లిలో నీటి ఎద్దడి..

**శంకర్‌పల్లి,మే 3, ప్రభాతవార్త:** ఎండాకాలం రావడంతో గ్రామా లలో నీటి కష్టాలు మొదల య్యాయి. అసలే గ్రామాలలో పాలన లేక ప్రజలు అష్టకష్టాలు పడు తున్నారు. ఉన్న గ్రామ పంచాయతీ సెక్రటరీలు వారు ఇష్టంవచ్చినట్టు వ్యవహ రించ డంతో ప్రజలకష్టాలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. సంకేపల్లి గ్రామంలో ఒకటవ వార్డుకు సంబంధించి నీటి కష్టాలు గురించి పంచాయతీ సెక్రెటరీ నరహరికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించు కోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరహరి తనకు నచ్చిన విధంగా ఉంటాడు అని ఏదైనా సమస్య గురించి చెబితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కొడితే కొట్టండి అని అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు అని గ్రామస్తులు అంటున్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద వచ్చిన డబ్బులు సైతం వెనక్కి. కేంద్ర ప్రభుత్వం పేదవారికి బాత్రూంలు కట్టుకోవడానికి స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12000 ( పన్నెండు వేలు)ఇచ్చింది. అయితే కొంతమందికి నిధులు రావటం ఆలస్యం అయ్యింది. ఘత నెలలో వారికి నిధులు వస్తే అలాంటి వారు ఈ ఊరిలో ఎవరు లేరు అని వెనక్కి పంపడంతో లబ్ధిదారులు మీడియాను ఆచరించారు. దీనిపై చర్యలు తీసుకుని మా డబ్బులు మాకు ఇచ్చేలా చేయమని ప్రాదేయపడ్డారు.నరహరి తీరు వల్ల గ్రామంలో చాలా సమస్యలు వస్తున్నాయని అని ఇప్పటికైనా సెక్రెటరీ నరహరి పైన పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి అని, మమ్మల్ని నీటి కష్టాలనుంచి కాపాడండి అంటూ పై అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలి



## నీట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

### -జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్,మే 3, ప్రభాతవార్త:** నీట్ పరీక్ష ఆదివారం జరగ ున్న నేపథ్యంలో పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.
వికారాబాద్ మునిసిపల్ పరిధిలో 5 పరీక్షా కేంద్రాల ు గుర్తించామని, వీటిలో 1193 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల రీత్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో అనవసరంగా గుమిగూడ వద్దని,తల్లిదండ్రులు,సంరక్షకులు అభ్యర్థుల ను డ్రాప్ చేసి వెంటనే ప్రదేశాన్ని విడిచిపెట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేవేయాలని ఎస్పీ ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.**

**రంగారెడ్డిజిల్లాప్రతినిధి హైదరాబాద్, మే 3 ప్రభాతవార్త :** నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి నీట్ 2025 పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మే 4న(ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 6వేల964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ ఉండేలా చూడాలని సూచించారు.
పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్‌ఫోటో సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులుకూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు.
ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్ష వచ్చే అభ్యర్థులకు సౌకర్యంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

# భూభారతితో భూసమస్యల సత్వర పరిష్కారం

**నవాబుపేట,మే 3,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి పోర్టల్ ద్వార భూ సమస్యలు సత్వర పరిష్కారాని నోచుకోంటాయని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్‌జైన్‌తో కలిసి భూభారతి పోర్టల్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ జయంతి సందర్భంగా కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించిందని ఆయన చెప్పారు. భూవివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించడానికి అవసరమైయ్యే విధంగా భూభారతి చట్టం ఉపయోగపడనుందని ఆయన అన్నారు. ఈ చట్టంలో భూమి యజమానికి అప్పీలు చేసుకునే అరుదైన అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు.
స్థాని తహశీల్దార్లు జారీచేసే పాసుపుస్తరాల్లో తప్పులు ఉంటే ఆర్డీవోకు సెక్షన్ 15 ద్వారా అప్పీలు చేసుకునే వీలును భూభారతి కల్పిస్తుందని తెలిపారు. ఆర్డీవో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ తీర్పుపై అభ్యంతరాలు ఉంటే 300 రూపాయలు చెల్లించి ట్రిబ్యూనల్‌కు వెళ్ళడానికి భూభారతి చట్టం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రితిక్‌జైన్ మాట్లాడుతూ కొత్త ఆర్‌వోఆర్ చట్టం రికార్డు ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ రికార్డు 6 సెక్షన్ 6 వ నిమంధనలో విటి క్రమబద్ధికరణ గురించి ప్రస్తావణ ఉందని చెప్పారు. సాదాబైనామా క్రమబద్దీకరణకు ధరఖాస్తు చేస్తే పీవోటీ, సిలింగ్, ఎల్ టీ ఆర్ ఉల్లంఘన లేదని నిర్ధారిస్తారని. స్టాంపు , రిజిస్ట్రేషన్ రుసుము 100 రూపాయలు చెల్లించాలని పరాశీలన అనంతరం దృవీకరణ పత్రాన్ని అందేస్తారని తెలిపారు.
రికార్డుల్లో నమోదు కూడా చేస్తారని అన్నారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో సాదామైనామ ద్వారా భూమి కొనుగోలు చేసి 12 ఎళ్ళుగా అనుభవంలో ఉంటూ 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 లోపు క్రమబద్ధికరణ కోసం ధరఖాస్తు చేసిన చిన్న సన్న కారు రైతులకు ఆర్డీవో విచారణ చేసి దృవీకరణ పత్రాన్ని జారిచేసే ఆవకాశం ఉందని ఆయన తెలిపారు.
ఈ లాంటి మరెన్నో వెసులు బాట్లతో భూభారతి చట్టంలో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగనాయక్, ఆర్డీవో వాసుచంద్ర, తహశీల్దార్ జయరాం, పిఏసిఎస్ చర్మన్ రాంరెడ్డి, ఏఎంసి చర్మన్ గీతాసింగ్, మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్‌రెడ్డి, తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పార్టీ పదవుల్లో కొత్త వారికే అవ్వకాశమివ్వాలి



## సిడబ్ల్యూసి సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

### వంశీచందర్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు సూచన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ మే 3 (ప్రభాతవార్త) కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలుగా ఎదుగాలంటే ప్రజాక్షేత్రంలో ముందువరసలో ఉంటు. ప్రజా సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించడానికి కృషి చేయాలని రా ష్ట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిబ్ల్యూసి సభ్యుడు మాజీ శాసనసభ్యుడు వంశీచందర్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో గత రెండు రోజుల క్రితం జరిగిన కాంగ్రెస్ ముఖ్యనేతల నుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కేవలం సుదీర్ఘకాలం ఒకే పదవిలో ఉంటు అదే ప్రాంతానికి పరిమితం కావాలని ఆశించడం మంచిది కాదని ఆయన కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవేగాని, బ్లాక్ కాంగ్రెస్ పదవులకోసం పోటి పడుతూ సంవత్సరాల తరబడి కొనసాగకుండా కొత్త వారికి అధిక ప్రధాన్యత నివ్వాలని వంశీచందర్‌రెడ్డి పార్టీ నేతలకు సూచించారు.రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ నేతలు చాల మంది సంవత్సరాల తరబడి ఏకకాలంగా కొనసాగుతు వస్తుండడాన్ని గుర్తు చేస్తు కేవలం రెండు మూడు సంవత్సరాలకే పరిమితం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.పార్టీలో పదవులు పొందడం ముఖ్యం కాదని, పొందిన పదవికి న్యాయం చేయడానికి క్షేత్రస్థాయిలో కృషి చేయడానికి పార్టీ నేతలు ముందుకు సాగాలని ఆయన కొంత మంది నేతలకు చురకలంటించే విదంగా మాట్లాడారు.రంగారెడ్డి జిల్లా తెలంగాణలోనే అతి పెద్ద జిల్లాగా ఉన్నందునా ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించే ఎమ్మెల్యేలుగాని, ఇతర ప్రజా ప్రతినిధులు ఆయా నియోజకవర్గాల కాం గ్రెస్ పార్టీ ఇంచార్జీ నేతలు సమన్వంతో పనిచేస్తు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కార్యచర్యణ రూపొందించుకోవాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ నేతల మధ్యన చిన్న చిన్న విబేదాలు ఉంటే సరిదిద్దుకొంటు ప్రజల మధ్యకు వెళ్లడానికి ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇక ముందు ఎక్కడ పార్టీకి నష్టం జరిగే విదంగా వ్యవహరించ కూడదనే సాకేంతాలను ఆయన నేతల దృష్టికి తెచ్చారుథ.ఎఐసిసి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న జై బాపు, జైభీం,జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల,పట్టణల వారిగా ఇంటింటికి వెలుతు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని వంశీచందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను రా ష్ట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎఐసిసి నేతలు ఖార్గే, రాహులుగాంధీ దృష్టికి తీసుక పోతానని ఆయన జిల్లా పార్టీ నేతలకు భరోస ఇచ్చారు.అంతకు ముందు పలువురు జిల్లా నేతలు స్థానికంగా ఇబ్రాహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఈ విషయంలో వంశీచందర్‌రెడ్డి కూడా ప్రత్యేక చోరువ చూపాలని కోరడంతో ఆయన పై విదంగా స్పందించారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

**మహేశ్వరంమే3(ప్రభాతవార్త)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కొత్తపేట చౌరస్తాలో ఆచార్య కొండలక్ష్మణ్‌బాపూజి విగ్రఅవిష్కరణ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కర్ణాటి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల పాలాది పరమేశ్వర్ వృద్దా అశ్రమంలో నిర్వహించిన స్థానిక పద్మశాలి నేతలు ఈ నిర్ణాయాని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎల్‌బినగర్ నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్నగణేశ్ అధ్యర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రా ష్ట పద్మశాలి నేతలతోపాటు స్థానికంగా నియోజకవర్గం నేతలు కూడా భారీగా పాల్గొన్నారు. ముఖ్యఅతిదిగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి ఛైర్మన్ ఈరవత్రి అనిల్‌కుమార్, తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమతం మురళి తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో కొండలక్ష్మణ్ బాపూజి కాంస్యవిగ్రఅవిష్కరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున అని అనుమతులు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. విగ్రహఅవిష్కరణ కోసం రా ష్ట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోపాటు పలువురు రా ష్ట మంత్రులు, స్థానిక నియోజకవ ర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నాయకుడు మాజీ శాసన సభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తోపాటు పలువురు రాజకీయనాయకులను కూడా అవ్వనిస్తామని స్థానిక పద్మశాలి సంఘ అధ్యక్షుడు పున్న గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి స్థానికంగా జిల్లా పరిదిలోని అన్ని ప్రాంతాల నుంచి పద్మశాలి నేతలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాతి నేతలు శీతాఅంజనేయులు, గజం అంజయ్య, కర్ణాటి వెంకటేశం, కర్ణాటి దనంజయ,చిప్ప ప్రభాకర్, ఇడం శ్రీనివాస్, చిక్క శ్రీనివాస్, వర్కల సూర్యానారాయణ, చెన్న నరేందర్ రాపోల్ శ్రీహరి పాల్గొన్నారు.



# 2 లక్షల 50 వేల రూపాయల ఎన్ఓసి చెక్కు అందజేత



**శంషాబాద్ మే 3, ప్రభాతవార్త :** నర్కూడ గ్రామానికి చెందిన పయల మల్లేష్ భార్యపద్మ అనారోగ్యంతో బాధపడుతూ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది. ఆమె ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండడంతో వైద్యం కోసం ముందస్తుగా ప్రభుత్వ పరంగా రెండు లక్షల 50 వేల రూపాయలను రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి రెండు లక్షల 50 వేల రూపాయల రూపాయల చెక్కు తన నివాస గృహంలో శనివారం అందజేశారు. సీనియర్ నాయకులు గణేష్ గుప్తా. కొడిగంటి చంద్ర రెడ్డి. మాజీ జెడ్పిటిసి నీరటితన్వి రాజు ముదిరాజ్. మాజీ ఎంపీటీసీ చందనవెల్లి శ్రీనివాస్. పాలమాకుల సింగిల్ విండో వైస్ చైర్మన్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. నీరటి శేఖర్ ముదిరాజ్. గుండాల విశ్వనాథం. పర్వతం ప్రభు. నరసింహా. పయల మల్లేష్ పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం



**కందుకూరు, మే 2, ప్రభాతవార్త:** ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలలోమంచిమార్కులు సాధించి కన్నవారికి ఉన్న ఊరుకు పేరుతెచ్చిన విద్యార్థిని వేముల శ్రీలక్ష్మిని కందుకూరు మండల పరిషత్ మాజీ పాధ్యక్షులు పల్లె క్రిష్ణగౌడ్‌కొత్తూరు మాజీ సర్పంచ్ వసంత సన్మానించి అశీర్వదించారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన వేముల క్రిష్ణ అనిత దంపతుల కూతురు శ్రీలక్ష్మి 10 వ తరగతి పరీక్ష ఫలితాలో 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించింది.ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో శ్రీలక్ష్మిని శాలువాతో సత్కరించి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉన్నశిఖరాలకు చేరుకోవాలని అశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీలక్ష్మి మట్టిలోని మాణిక్యం అన్నారు. అందరూ చదువుకుంటారని లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టం అనుకోకుండా చదువును ఇష్టంతో చదివితే ఇలాంటి ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. మారుమూల గ్రామంలో జన్మించినా అవకాశాలను అందిపుచ్చుకుని పట్టుదలతో చదివి 10వ తరగతి పరిక్షా పలితాలలొ మంచి మార్కులు సాధించారని ఇది సాటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మంచిగా చదువుకునే విద్యార్థులకు తమ సహకారం ఎప్పుడు ఉంటుందని శ్రీలక్ష్మి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి ఎదిగి కన్నవారికే కాకుండా ఉన్నఊరికి ఈ మండలానికి గుర్తింపు తీసుకునిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి తల్లితండ్రులతోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే3 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్‌నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్‌లు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.18 వేలతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు అర్హతను బట్టి ప్రమోషన్లు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం నాయకులు రత్నం, యాదయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, శంకర్, కిష్టయ్య, పాల్గొన్నారు.

## శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే3 :** విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ షాద్‌నగర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో పాలమూరు విభాగ్ సహ కార్యదర్శి మఠం రాచయ్య చేతుల మీదుగా శోభాయాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ, ప్రఖండ ప్రముఖ్ రొళ్ల గిరి, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు బిజినెపల్లి రంగయ్య, కార్యదర్శి బాల బ్రహ్మాచారి, షాద్‌నగర్ విహెచ్‌పి అధ్యక్షుడు ఏముల సందీప్, కార్యదర్శి వడ్యాల ఋషికేష్, కోశాధికారి దిలీప్ రెడ్డి, పసులాది హన్మంత్ రెడ్డి, హిందువాహిని చెట్ల వెంకటేష్, గుడాల రమేష్, అమ్మాపురం శేఖర్, పశులేటి శ్రవణ్, కోట జనార్ధన్, కాసోజు శివ, పబ్బతి మధుసూదన్ రెడ్డి, కాట సుధీర్, గజేందర్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**షాద్‌నగర్,ప్రభాతవార్త, మే3 :** అభివృద్ధిలో భాగంగా శనివారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్‌సింగ్ కాలనీలో తులసీ రామ్ ఇంటి నుండి రమేష్ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం శంకుస్థాపన చేసిన సందర్భంగా అధికారులు సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్ల నాణ్యతను మాజీ కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్, కాలనీ వాసులు రోమియో రమేష్, శేఖర్, రమేష్, శ్రీనివాస్, కాంట్రాక్టర్ రాఘవేందరన, తదితరులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ మార్కులు సాధించినవిద్యార్థులకు సత్కారం

**ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త:** పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని మెరిట్ హైస్కూల్‌లో చదవి టెన్త్ పరీక్షలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను అభినంధించారు. విద్యార్థులు ఎస్.బాలాచారీ 585 మార్కులు, డి.దీక్షిత 577, టి.నాగశరణ్య 558, శివ 548లు మార్కులు పొందగా మెరిట్ స్కూల్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె.పుష్పలత, చైర్మన్ కె.పద్మారెడ్డి, డైరెక్టర్లు ఎస్.పద్మారెడ్డి, కె.బాబుల్‌రెడ్డి, జి.అభినందన్‌రెడ్డి, అధ్యాపకులు మండల టాపర్‌గా వచ్చిన బాలాచారీని సన్మానించి అభినందించారు.

## ఫైఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**గిరిజన నేతజటావత్ లక్ష్మణ్ నాయక్ డిమాండ్**

**నందిగామ,మే3 ప్రభాతవార్త :** గిరిజనుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యానించితెలుగు సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని నందిగామ మండల తాటిగడ్డ తండాకి చెందిన గిరిజన నేత జటావత్ లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హీరో సూర్య నటించిన రెట్రో సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన విజయ్ దేవరకొండ, యావత్ గిరిజన జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

## కలనెరవేర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**నందిగామ మే 3 ప్రభాతవార్త :**అడగగానే రేషన్ షాపు మంజూరు చేసి ఎన్నో సంవత్సరాల కల నెరవేర్చిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నందిగామ మండలం వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా గ్రామపంచాయతీ ఏర్పడిన రేషన్ దుకాణం లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అడగగానే రేషన్ షాప్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## సామాజికసేవలో విష్ణువర్ధన్‌రెడ్డికి డాక్టరేట్

**ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కొనిగూడకు చెందిన బొక్క విష్ణువర్ధన్‌రెడ్డికి సామాజికసేవలో గౌరవ డాక్టరేట్ లభించింది. శుభమస్తు ఇన్ఫ్రా గ్రూపు చైర్మన్‌గా ఉన్న విష్ణువర్ధన్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవకు గాను డాక్టరేట్ పురస్కారం లభించింది. తమిళనాడు రాష్ట్ర హెసూరు పట్టణంలో జరిగిన ఏసీయన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ పట్టాను అందించి గౌరవించారు. నిరుద్యోగ యువతకు అన్ని రకాల ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నందుకు గాను ఈగౌరవ డాక్టరేట్ పట్టాతో ఆయనను సత్కరించారు. డాక్టరేట్ రావడం పట్ల విష్ణువర్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ రానున్న కాలంలో మరింత సామాజిక సేవ చేసే బాధ్యత పెరిగిందని తనకు డాక్టరేట్ పట్టాను అందించిన ఏసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కడ్తాల్, మే 3, ప్రభాత వార్త :** వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రాత్రి ఈదురుగాలులు,వడగళ్లతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. శనివారం మండలంలోని ఏక్వాయిపల్లి, మర్రిపల్లి,ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఏక్వాయిపల్లి గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు.
పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా



స్థానిక శాసనసభ్యులు ప్రత్యేకచొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, చరికొండమాజీసర్పంచ్‌లాల్కోట నరసింహగౌడ్ రైతులు వీరయ్య, బిక్షపతి, నర్సింహ,యాదయ్య,బాలయ్య, కృష్ణయ్యనాయకులు నర్సింహ,జంగయ్య, సురేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి విరాళం



ఎమ్మెల్యేకు విరాళం అందజేస్తున్న ఇండస్ట్రీ అధినేత బంకట్‌లాల్ భాటీ, తదితరులు.

**షాద్‌నగర్ రూరల్,మే 3, ప్రభాత వార్త :** షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకోవడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో దాతల సహకారంతో నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతుంది. ఈ క్రమంలోనే శనివారం కేసర్ ఇండస్ట్రీ అధినేత బంకట్‌లాల్ భాటి రూ.15 లక్షల విరాళం ప్రకటించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈమేరకు శనివారం కేసర్ అధినేత స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని విరాళాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. అనంతరం ఇండస్ట్రీ అధినేత మాట్లాడుతూ... ఎందరో పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే భవన నిర్మాణం చేపట్టాడం అభినందనీయమని, ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీకారం చుట్టడం నిజంగా హర్షించదగ్గ విషయమన్నారు. పేద విద్యార్థుల కోసం దాతల సహకారంతో నిర్మిస్తున్న కళాశాల భవన నిర్మాణంలో తమ వంతు భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కళాశాల నిర్మాణం కోసం దాతలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని, కళాశాల నిర్మాణానికి దాతలు, కళాశాల పూర్వవిద్యార్థులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసికట్టుగా ముందుకు వచ్చారనిరాబోయే రోజుల్లో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వచ్చే ఎన్నికలలో సత్తాచాటాలి

**జిల్లెడుచౌదరిగూడ, మే, 3,ప్రభాతవార్త :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజెపి పార్టీ సత్త చాటాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన పెర్కొన్నారు. ప్రజలు బీజెపి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో నరేంద్రమోది చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రాబోయే జోరులలో తెలంగాణ రాష్ట్రంలో బీజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్‌రావు, మండల అధ్యక్షుడు ఎదిర రాజు, మనోహార్‌రెడ్డి, కోనెరు శ్రీనివాస్, కుర్మయ్య, తదితరులు ఉన్నారు.

## కీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం

**మహేశ్వరం సీఐ హెచ్. వెంకటేశ్వర్లు.**



ప్రీమియర్ లీగ్ సీజన్ 9ను ప్రారంభిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు.

**మహేశ్వరం, మే 3 ప్రభాతవార్త :** క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయని మహేశ్వరం సీఐ హెచ్. వెంకటేశ్వర్లు అన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని కోళ్లపడకల్ గ్రామంలో నిర్వహించిన కెపిఎల్ ప్రీమిరయ్ లీగ్ సీజన్ 9ను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని యువత జీవితంలో ఆట ఒక భాగమని, ఆటలు వినోదాలు, శారీరక వ్యాయామం ద్వారా వారిని అనందపరుస్తాయన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడడానికి, గ్రామ ప్రజల మద్య ఐక్యతను పెంచడానికి దోహదం చేస్తాయని అన్నారు. కేపీఎల్ ప్రిమియర్ లీగ్ ఆల్ టీం స్పాన్సర్ రూ.1లక్షల50వేలు మేనేజ్‌మెంట్‌కు అందజేశారు. కె. రాజేష్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి, ఆల్ టీమ్‌లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, నందిగామ నర్సింహా, చంద్రయ్య, యాయయ్య, నర్సింహా, కుమార్, మల్లేష్, ప్రవీణ్, శేఖర్, భాస్కర్, అనంతరెడ్డి, రఘుపతి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## సాగుపై రైతులు దృష్టిసారించాలి

**కమిషనర్ శ్రీజన**



కో ళ్ళ ఫారంను పరిశీలిస్తున్న కమీషనర్ శ్రీజ

**నవాబుపేట మే 3,ప్రభాతవార్త :** రైతులు ఆదాయ వనరులు పుష్కలంగా లభించే ఉద్యాన వన పంటలను సాగుచేయడానికి రైతులు ముందుకు వచ్చేవిధంగా అధికారులు ప్రోహచ్చహించాలని పంచాయతిరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శ్రీజన సూచించారు. శనావారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామి పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలతో ముఖాముఖిగా మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిమ్మారెడ్డిపల్లిలో ఉపాధి హామి పథకం ద్వారా నిర్మించిన కోళ్ళ ఫాంను ఆమె ప్రారంభించారు. మండల కేంద్రం పరిసరాల్లో ఫాంపండ్ పనులను, వట్టిమీనపల్లిలో నిర్వహిస్తున్న నర్సరిని పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామి పనుల్లో భాగంగా పొలం గట్లు పనులతో పాటు చెక్ డ్యాంల నిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టాలని అన్నారు. దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన ఇవ్వాలని సూచించారు. రైతులు ఆదాయ వనరులను అంధించే ఉద్యాన వన పంటలు సాగుచేసుకోవాలన్నారు. మార్కెటింగ్ సదుపాయలను అధికారులు కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీవో శ్రీనివాస్, డిపివో జయసుధ, పంచాయత్‌రాజ్ అధికారి ఉమేష్, ఎంపిడివో అనురాధ, ఏపివో లక్ష్మీ, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**షాబాద్, మే 3, ప్రభాతవార్త:** బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ఘటన షాబాద్ మండలంలోని ముద్దెంగూడ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుటాల మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు.

## వేసవి శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈవో

**షాబాద్, మే 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి పలు అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ తెలిపారు. శనివారం షాబాద్ లో విలేకరులతోఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకుఈనెల 5నుండి19 తేదీ వరకు, 15 రోజులపాటు పలు అంశాల్లో శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. షాబాద్ మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రాన్నినిర్వహిస్తున్నామనితెలిపారు.మండలంలోనిప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గేమ్స్, యోగ, డ్రాయింగ్, క్రాఫ్ట్ వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ముదిరాజ్‌లను బిసిఏ లో చేర్చడం సరైంది కాదు

**కొడంగల్ రూరల్, మే 3 ప్రభాతవార్త:** ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏలోకి మార్చడం సరైంది కాదని, ఏలోకి మార్చే ముందు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వడ్డెరలను బీసీ ఏ నుంచి ఎస్టీ జాబితాలో చేరుస్తామని అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చినా నేటి వరకు హామీగానే మిగిలిపోయిందన్నారు. ముదిరాజ్‌లను బీసీ ఏలోకి చేర్చితే విద్య, ఉద్యోగ, రాజకీయపరంగా తమకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. వడ్డెర సంఘం నాయకులు భీమారాజు, దస్తప్ప, భీములు, కిష్టప్ప, బసంతి, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓలకు కొత్త సెల్ నంబర్లు..

**దుద్యాల్, మే 3, ప్రభాతవార్త:** జిల్లాలో వ్యవసాయ అధికారుల ఫోన్ నెంబర్లు మారాయి. ఇందులో భాగంగా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారు(ఏఈవో)లకు కొత్త ఫోన్ నెంబర్లు ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం గ్రామాల్లో వరి ధాన్యం సేకరణ కొనసాగుతున్న సమయంలో రైతులకు మరింత అందుబాటులో ఉండే విధంగా అధికారులు కొత్త నెంబర్లు కేటాయించారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దుద్యాల్ మండలంలో క్లస్టర్ వారిగా...1.దుద్యాల్ కె.భావన ,8977768852 2.హస్నాబాద్ వి.రేణుక 89777688593. కుదురుమల్ల కే.జ్యోతి 8977768860 4.పోలేపల్లి.పి.మాణికేశ్వరి8977768861.

# దౌర్జన్యంగా రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్‌పై అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**ప్రజా సంఘాల డిమాండ్**

**కొడంగల్,మే 3ప్రభాతవార్త**

కొడంగల్‌మండలంలోనివర్సాపూర్ గ్రామానికి చెందిన ఇస్వప్ప, ప్రవీణ్‌కుమార్ అనే దళితుల పట్టా భూమి(30గుంటలు)లో నుంచి అక్రమంగా కాంట్రాక్టర్ రోడ్డు వేస్తున్న ప్రదేశాన్ని శనివారం వ్యవసాయ కార్మిక సంఘం,సీఐటీయూ,ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ హక్కుల పోరాట సంఘం,మినిటరింగ్ కమిటీ నాయకులు పరిశీలించారు.దళితుల హూముల్లో వారి అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు వేస్తు వారిని ఆర్థికంగా నష్టపరిచిన కాంట్రాక్టర్‌పై ఎసీఈఈ్కు,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని,అలాగే కాం ట్రాక్టర్ లైసెన్స్‌ను వెంటనే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని అలాగే రోడ్డు పనులను వెంటనే నిలివేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య,సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులుబుస్స చంద్రయ్య, కొత్తూరు చెం ద్రయ్య,దస్తప్ప మాట్లాడుతూ రైతు భూమి ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజా ప్రయోజనాలకు తీసుకోవాలంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకా రం నోటిఫికేషన్ జారీ చేసి బాధితులకు అట్టి నోటీసులు అందించి వారి సమ్మతితో ప్రభుత్వం తీసుకోవాలన్నారు. బాధితులు ఒప్పుకుంటే వారికి చట్టప్రకారం మార్కెట్ రేటుకు 4 రేట్లు నష్ట పరిహారం చెల్లించాలన్నారు.



మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

అలా కాకుండా దౌర్జన్యంగా దళితుల భూమిని లాకొ ్కని కాంట్రాక్టర్ అక్రమంగా రోడ్డు వేయడం చట్టవిరుద్ధమన్నారు.తక్షణమే రోడ్డు పనులు నిలిపి వేసి కాంట్రాక్టర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలోపెద్దఎత్తున ఆందోళన చెపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఇస్వప్ప, జి.చిన్నయ్య, రాజు,హన్మంత్ పాల్గొన్నారు.

## నరేందర్‌రెడ్డికి గజల్ ప్రతిభా పురస్కారం



ద్యావరి నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న వైస్‌చాన్స్‌లర్, కవులు

**పెద్దేముల్,మే 3, ప్రభాతవార్త:** ప్రముఖ కవి, పెద్దేముల్ జిల్లా పరిషత్ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి గజల్ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. శనివారం హైద్రాబాద్‌లోని రవింద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ వెలుదండ నిత్యానందరావు, గజల్‌సాహిత్య వేదిక అధ్యక్షులు ఇరివింటి వెంకటేశ్వర శర్మ ద్యావరి నరేందర్‌రెడ్డికి పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించారు. రెండు దశాబ్దాలుగా గజల్ ప్రక్రియలో విశేషంగా కృషిచేస్తు భక్తి, అభ్యుదయ, ప్రణయ భావాలతో గజల్లు రచన చేస్తున్నందుకుగాను పురస్కారాన్ని అందిస్తున్నట్లు వారు తెలిపారు. తెలుగు గజల్‌ప్రక్రియను భక్తిమార్గంలోనడిపించిన ద్యావరి నరేందర్‌రెడ్డి యువకవులకు మార్గనిర్దేశం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు రెంటాల వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణేశ్వర శర్మ, గడ్డం శ్యామల, కొరుప్రోలు మాధవరావు, వెన్నెల సత్యం, గజల్ నాయకుడు కేశిరాజు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ద్యావరి నరేందర్‌రెడ్డి గజల్ పురస్కారం అందుకోవడం పట్ల తాండూరు కళాభారతి ప్రతినిధులు రామక్రిష్ణరాజు, కోటం చంద్రశేఖర్, గాజుల పవన్‌కుమార్, సిద్దిలింగయ్య,జైపాల్‌రెడ్డి,మొగులయ్య, జడ్‌పి హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు సునిత ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేశారు.

## వైద్యుల నిర్లక్షం నిండు గర్భిణిమృతి

**తాండూరు మాతాశిశు ఆసుపత్రిలో ఘటన !**

**పెద్దేముల్,మే3,ప్రభాతవార్త:** వైద్యులనిర్లక్షంతోఓనిండుగర్భిణి మృతిచెందిన సంఘటనవికారాబాద్ జిల్లా తాండూరు మాతాశిశు ఆసుపత్రిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ మండలం పాషాపూర్ తాండాకు చెందిన సుమిత్రబాయి జైసింగ్‌లు భార్యభర్తలు. వీరికి ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఉన్నారు.నాలుగోసారి సుమిత్రభాయి 8నెలల గర్భవతిగా ఉంది. శనివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో ఆమేను కుటుంబీకులు తాండూరు పట్టణంలోని హైద్రాబాద్‌రోడ్డు మార్గములో గల మాతాశిశు ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఉదయం 6 గంటలకు తీసుకొస్తే 7.30 గంటలకు వైద్యులు స్పందించి ప్రసవం కోసం తీసుకెళ్ళారని ఆమే భర్త జైసింగ్ తెలిపారు. కాసేపటికే సుమిత్రాభాయి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. సుమిత్రాబాయికి చికిత్స అందించడంలో వైద్యులునిర్లక్షం చేయడం వల్లే ఆమేమృతిచెందిందని జైసింగ్ ఆరోపించారు. తల్లి శిశువు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## పదిశాతం భూమిని కాపాడండి

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బాబు నాయక్**

**షాద్‌నగర్,ప్రభాతవార్త,మే3 :**కోట్ల రూపాయల విలువైన గ్రామ పంచాయతీకిచెందిన పదిశాతం భూమిని కొందరు కబ్జా చేసి ఆక్రమించారని, ఆ భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌కు బాబు నాయక్ ఫిర్యాదు చేశాడు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామ శివారులో సర్వే నెం.649లో వెంచర్ చేసిన సమయంలో గ్రామ పంచాయతీకి పదిశాతం భూమిని 2004వ సంవత్సరంలో దస్తావేజు నెం.7637/2004 ద్వారా రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ కొందరు ఆ పదిశాతం భూమిని కబ్జా చేసి ఆక్రమించారని, ఆ పదిశాతం భూమిని కాపాడాలని బాబు నాయక్ కోరారు.

## ఘనంగా ఆంజనేయస్వామి పల్లకి సేవ

**షాద్‌నగర్,ప్రభాతవార్త,మే3:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం ఆధ్వర్యంలో స్వామి వారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించితీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన తిరుపతయ్య చారి, అనసూయ దంపతులు తమ కుమారుడు గన్నోజు వర్షిత్ జన్మదినం సందర్భంగా దేవాలయ అభివృద్ధి రెండు వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలంగౌడ్, అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, చేగూరి రాఘవేందర్ గౌడ్, గడ్డమీది రమేష్, మంచిరేవుల అశోక్, శంకర్ గౌడ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యుడు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ఆగం ఆగం

**కేశంపేట మే 3 ప్రభాతవార్త :** కేశంపేటమండలపరిధిలోని కోనాయిపల్లి గ్రామంలోశనివారం సాయంత్రం ఉరుములమెరుపులతో, ఈదురు గాలులతో కూడిన వడగళ్లవర్షం కురిసింది, ఈదురు గాలులకు రోడ్డుపై విరిగిపడ్డ భారీవృక్షాలు రహదారిపై విరిగిపడ్డ చెట్లతో వాహనదారులకు తప్పని తిప్పలు.

## విద్యుత్ షాక్ గురై యువకుడు దుర్మరణం

**నందిగామ మే3 ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రం 44వ బైపాస్ జాతీయ రహదారి పక్కన నాయి ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద కిషోర్ (21 ) అనే యువకుడు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మృతుడు మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం, జనుకురాల గ్రామానికి చెందిన వాడిగా పోలీసులు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నట్లుగా పేర్కొన్నారు. ప్రమాద సమయంలో కిషోర్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద పనులు చేస్తుండగా క్రింద మరో ఇద్దరు యువకులు ఉన్నట్లు చెప్పారు. ఈ విషాద సంఘటనతో మృతుని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఈ సంఘటనపై మృతుని తల్లి నీలమ్మ ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## గ్రామాలు అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కడ్తాల్, మే 3, ప్రభాత వార్త :** ఏఐసీసీ పిలుపు మేరకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కడ్తాల్ మండలం మైసిగండి మైసిగండి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి ప్రజలతో మమేకమై జై బాపు జై భీం, జై సంవిధాన్ ఆవశ్యకత గురుంచి వివరించారు. ఈ సంధర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు స్థానిక నాయకులతో ప్రజలతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు ఏఐసిసి అధ్యక్షులుగా నియమితులై 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అదేవిధంగా రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారతదేశంలో గాంధీ గారిని అంబేద్కర్ గారిని రాజ్యాంగాన్ని కించపరుస్తూ మాట్లాడుతున్న వ్యక్తులను అధికార బిజెపి పార్టీని ఎండగట్టాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.. భవిష్యత్ లో ఈ ప్రాంతాన్ని ఇంకా ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామన్నారు.
అనంతరం గ్రామస్థుల చేత అయన రాజ్యాంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్. డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డీ, అమనగల్ వైస్ చెర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డీ, డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు శంకర్, బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు జవహర్ లాల్, యాదగిరి రెడ్డి, హిరాసింగ్, శేఖర్ గౌడ్, తులసి రామ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, ఇమ్రన్, మండల అధ్యక్షులు బోసు రవి, భానుకిరణ్, సాయి, సేవ్య నాయక్, హరీ నాయక్, లక్ష్మణ్ శివ, శ్రీను, రమేష్, మహేష్, సురేష్, కృష్ణ పాల్గొన్నారు.